క్లుప్తంగా

ల్యాబ్ టెక్నీషియన్‌లపై చర్యలు తీసుకోవాలి

పీలేరురూరల్ : పీలేరు ప్రభుత్వాస్పత్రిలో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్‌లపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ (డీబీఎస్‌ఎఫ్) జిల్లా అధ్యక్షులు బద్దె భానుప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో పని చేస్తున్న ల్యాబ్‌టెక్నీషియన్స్ ప్రయివేట్ ఆస్పత్రుల్లో ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

పెద్దతిప్పసముద్రం : విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ ముఖ్యమని ఎంపీడీఓ కేఎస్ బాలాజీ అన్నారు. బుధవారం ఆయన స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో, మౌలిక వసతుల కల్పనలో ఏమైనా లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రధానంగా విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఈవోఆర్డీ యోగానంద్, హెచ్‌ఎం అపర్ణాదేవి ఉన్నారు.

డిపోకు కొత్త బస్సులు మంజూరు

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ–1డిపోకు కొత్త బస్సులు మంజూరైనట్లు డీఎం మూరె వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజీలో సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. బెంగళూరు, కడప రూట్‌లతో పాటు పలు ప్రాంతాలకు కొత్త బస్సులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సిబ్బంది సమష్టిగా పని చేసి ఆదాయం పెంచడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐ రేవతి, ఎంఎఫ్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

వరదబాధితులకు మేము సైతం

మదనపల్లె సిటీ : వారంతా చిన్నారులు.. తల్లిదండ్రులు ఇచ్చిన ప్యాకెట్ మనీ ఖర్చు చేయకుండా సేవా దృక్పథంతో విజయవాడ వరద బాధితులకు విరాళాలు అందజేశారు. మదనపల్లె సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్యాకెట్ మనీని పాఠశాల కరస్పాండెంట్ చేతుకు అందజేశారు. రూ. 50 వేలు ప్రోగు చేశారు. దీనిని బుధవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విద్యార్థుల చేతుల మీదుగా కరస్పాండెంట్ అందజేశారు. చిన్నారుల ఔదార్యాన్ని ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. ఇలా అందరూ ముందుకు రావాలని కోరారు.

ట్రాఫిక్ సీఐగా లక్ష్మీనారాయణ

మదనపల్లె : పట్టణ ట్రాఫిక్ సీఐగా లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరులో పనిచేస్తున్న ఆయన ఇటీవల జరిగిన సీఐల బదిలీల్లో భాగంగా మదనపల్లెకు వచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేస్తామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వన్‌వే నిబంధనను పటిష్టంగా అమలు చేస్తామన్నారు.

నల్లబ్యాడ్జీలతో వైద్యుల నిరసన

పీలేరు రూరల్ : రాష్ట్ర హెల్త్ సెంటర్స్ డాక్టర్ అసోసియేషన్స్ పిలుపు మేరకు మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు జీవో నెంబరు 85కు వ్యతిరేకంగా బుధవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్‌కుమార్, డాక్టర్ శైలజ మాట్లాడుతూ జీవో నెంబరు 85ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా తమ మూడేళ్ల సర్వీసు పోతుందని తెలిపారు. ఇలా జీవో మార్చడం అన్యాయమని తెలిపారు.

జాబ్‌మేళాలలో 31 మంది ఎంపిక

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి జాబ్‌మేళాలలో 31 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలు మొత్తం 67 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఐదు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి వివిధ ఉద్యోగాలకు 31 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు.

జీతాలు చెల్లించాలని నిరసన

మదనపల్లె : పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ సర్వజన బోధనాసుపత్రి అవుట్‌సోర్సింగ్ జీడీఏ సిబ్బంది బుధవారం ఆస్పత్రి ఎదుట ఏఐటీయూసీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ నాయకులతో కలిసి ప్రభుత్వానికి, ఆస్పత్రి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జీడీఏ సిబ్బందికి 13నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛతపై శ్రద్ధ వహించాలి

–యూజీసీ చైర్మన్ జగదీష్‌కుమార్

కురబలకోట : ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాలయాల్లో క్యాంపస్‌లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేంద్ర యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చైర్మన్ ఎం. జగదీష్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన విద్యాలయాల్లో క్లీన్ క్యాంపస్‌లపై ఆన్‌లైన్ ద్వారా అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఇందులో భాగంగా మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

అట్టహాసంగా గణేష్ నిమజ్జనోత్సవం



మదనపల్లె: మల్లికార్జున సర్కిల్ వినాయకుడి ఊరేగింపు



వాల్మీకిపురం: కొత్తపేటవీధిలో అన్నదానం చేస్తున్న భక్తులు

మదనపల్లె సిటీ : మదనపల్లె పట్టణంలో పలు చోట్ల బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.కాట్లాటపల్లె రోడ్డు, అమ్మచెరువుమిట్ట, చంద్రాకాలనీ, నీరుగట్టువారిపల్లె, మల్లికార్జున సర్కిల్, వాల్మీకివీధి, అప్పారావుతోట, సొసైటీకాలనీ ప్రాంతాల్లోని వినాయకుని విగ్రహాలను ప్రత్యేక ట్రాక్టర్‌లో అలంకరణ చేసి డీజె నృత్యాలు, బళ్లారి డ్రమ్ముల వాయిద్యాలు మధ్య కోలాహలంగా జరిగింది. పట్టణ సమీపంలోని తట్టివారిపల్లె చెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రామిరెడ్డిలేవుట్‌లోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం పురస్కరించుకుని అన్నదానం చేశారు.

రామసముద్రం : రామసముద్రం మండల పరిధిలోని గంపనపల్లి , దాసార్లపల్లి , ఊటుగొల్లపల్లి తదితర గ్రామాల్లో వైభవంగా వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. యువకులు ఎంతో సంతోషంగా రంగులు చల్లుకొని వినాయకస్వామిని ఊరేగింపు చేశారు. అలాగే గంపనపల్లిలో వైభవంగా గ్రామ పెద్దలు , యువకులు ఆధ్వర్యంలో గణేషుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

తంబళ్లపల్లె : గణేష్ నవరాత్రులల్లో భాగంగా ఐదవ రోజు మండలంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాత కళాశాల మైదానంలో గణేష్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి బుధవారం గ్రామస్థులు పూజలు నిర్వహించారు. యువకుల కోసం ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. యువకులు, చిన్నారులు ఉట్టి కొట్టేందుకు ఎరగబడటం విశేషం.



కలకడ: వినాయక లడ్డూ దక్కించుకున్న కేసర్ల రాంకిషోర్ దంపతులు

బి.కొత్తకోట : వినాయకచవితి పండుగ సందర్భంగా బి.కొత్తకోట నగరపంచాయతీలో, మండలంలోని గ్రామాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు బుధవారం వేడుకగా నిమజ్జనోత్సవ కార్యక్రమాలు జరిగాయి. భక్తులు మేళతాళాలతో, రంగులు చల్లుకుంటూ ప్రదర్శనగా గుమ్మసముద్రం చెరువు, అచ్చమ్మకుంటల వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

వాల్మీకిపురం : భజరంగ్ దల్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ బాయ్స్ హాస్టల్ సమీపంలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహాంను బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అలంకరించిన పల్లకిలో గణేషుని విగ్రహాలను ఏర్పాటు చేసి పట్టణంలోని పుర వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత కేరింతలు కొడుతూ ఉల్లాసంగా నృత్యాలను చేశారు. సాయంత్రం దాకా పురవీధుల్లో ఊరేగించి పట్టణ శివారు ప్రాంతంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

కలకడ : వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఐదవరోజు అనేక గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. పలుచోట్ల అన్నదానం చేశారు. ఆయా గ్రామాల పరిధిలోని నీటకుంటలలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

కలకడ లడ్డూ రూ.86,116

మండల కేంద్రమైన కలకడలో ఏర్పాటు చేసి నిత్య పూజలు అందుకున్న వినాయకుని చేతిలోని లడ్డూను వేలంలో రూ.86,116లకు స్థానిక శ్రీవేణుగోపాలవీధికి చెందిన కేసర్ల రాంకిషోర్ దంపతులు దక్కించుకున్నారు. అలాగే ఇందిరమ్మకాలనీలో వినాయక లడ్డూను రూ.17116కు అదే కాలనీకి చెందిన గణేష్ దంపతులు దక్కించు కున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ప్రజలు ఎంతో ఉత్సాహంతో గణనాథులను నిమజ్జనానికి తరలించారు. గణపతి బొప్పా మోరియా అంటూ యువతీ యువకులు రంగులు చల్లుచుంటూ కేరింతలు, డ్యాన్సులతో అలరిస్తూ బళ్ళారి డ్రమ్ముల శబ్దాల నడుమ వినాయకుడి ప్రతిమలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు.

కురబలకోటలో..

కురబలకోట : మండలంలోని చేనేతనగర్‌లోని జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో విద్యార్థులు చవిత సంబరాల్లో భాగంగా ఉట్ల ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉద్యోగి బుర్ర విశ్వనాథ్ రూ. 20,116కు చవితి లడ్డూ వేలంలో సొంతం చేసుకున్నారు. అంగళ్లలో యూత్ లీడర్ శెట్టి భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం జరిగింది. కురబలకోట, తెట్టు, ముదివేడు తదితర గ్రామాల్లో నిమజ్జనం చేశారు.

వరదలో ముంచింది ప్రభుత్వమే

- అప్రమత్తం చేయడంలో నిర్లక్ష్య ఫలితమే విజయవాడ ముంపు
- బాధితులను ఆదుకోవడంలోనూ అలసత్వమే
- మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



బి.కొత్తకోట : విజయవాడను వరదలో ముంచింది ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విమర్శించారు. దీని ఫలితంగానే లక్షలాది మంది ప్రజలు రోజుల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్థల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ బుడమేరు నుంచి నీటిని విడుదల చేసిన ప్రభుత్వ తప్పిందంవల్లె వరద ముంచేసిందన్నారు. బుడమేరు వరదలపై వాతావరణశాఖ ముందస్తుగానే ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికి అందుకు తగ్గట్టుగా చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విలఫమైందన్నారు. వరదలపై ప్రజలను అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించి ఉంటే ప్రాణనష్టం జరిగి ఉండేదికాదన్నారు. ఇళ్ల చుట్టూ, పై అంతస్తు వరకు నీటి మునిగిన ఇళ్లలోనే రోజుల తరబడి ఆహారం, నీళ్ల లేక ప్రజలు అల్లాడిపోయినా సహాయక చర్యల విషయంలో నిర్లక్ష్యం తాండవించిందన్నారు. వరద ప్రాంతాల్లోని ప్రజలు ఆదుకోమంటూ ఆర్తనాదాలు చేస్తున్నా ప్రభుత్వం ప్రకటనలతో సరిపెట్టిందన్నారు. వరదలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించడంలో తీవ్ర జాప్యం జరిందన్నారు. సీఎం చంద్రబాబు పర్యటనల వెంటే అధికార యంత్రాంగం ఉండటంతో సహాయ చర్యలపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకుండా సత్వరమే బాధితులను ఆదుకునే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బైక్, కార్లు, ఇతరా పరికరాలు, ఇళ్ల దెబ్బతినడం, ఇళ్లలో విలువైన వస్తువులు, ఆభరణాలు నష్టపోయిన బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విజయవాడ ప్రజలు మళ్లీ సాధారణ జీవితం ప్రారంభించాలంటే చాలా సమయం పడుతుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఆదుకోవాలని కోరారు. వరదతో మరణించిన కుటుంబాల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. కుటుంబ సభ్యున్ని కోల్పోయిన బాధితులకు ఎంత సహాయం చేసినా తక్కువేనన్నారు. వరదలో సర్వం కోల్పోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా సత్వరమే చర్యలు చేపట్టి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. బాధితులకు అండగా నిలిచి వరద బాధితులను పరామర్శించి ఓదార్చి మాజీ సీఎం జగన్‌పైనా, వైఎస్సార్‌సీపీ నేతలపైనా చంద్రబాబు విమర్శలు చేయడం దారుణమన్నారు. ప్రతిపక్షంపై విమర్శలు చేయడం మానుకొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఫ్రీహోల్డ్ రీ సర్వే రికార్డులు పక్కాగా ఉండాలి

సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

కలికిరి : ఫ్రీహోల్డ్ రీ సర్వే రికార్డులు పక్కాగా నిర్వహించాలని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఫ్రీహోల్డ్ రీ సర్వేను బుధవారం ఆయన మండల పరిధిలోని మర్రికుంటపల్లి గ్రామంలో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాన్యువల్ టెన్‌వన్, అడంగళ్ రికార్డులను తనిఖీ చేసిన కొనుగోలు చేసిన డీకేటీ, పోరంబోకు భూములు ఫ్రీహోల్డ్ లిస్టుకు ఎలా వచ్చాయని తహశీల్దారు మహేశ్వరిబాయిని ప్రశ్నించారు. ఇటువంటి వాటిని రీ సర్వేలో తిరస్కరించాలని ఆదేశించారు. ప్రతి సర్వే నెంబరూను రీ సర్వేలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించుకున్న తరువాతనే తిరస్కరణ లేదా ఆమోదం చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గుండ్లూరు గ్రామం అద్దవారిపల్లి వద్ద అగ్రికల్చర్ నుంచి నాన్‌అగ్రికల్చర్ మార్పుకు దరఖాస్తుకు సంబంధించిన భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్వేయరు దేవి, వీఆర్‌ఓలు శ్రీనివాసులు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.



ఫ్రీహోల్డ్ రీసర్వే రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

రామసముద్రం : మండలంలోని ఎరువుల దుకాణదారులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మదనపల్లె వ్యవసాయ సహాయ సంచలకులు శివశంకర్ హెచ్చరించారు. బుధవారం ఆయన రామసముద్రంలోని ఎరువు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ యూరియాతో ముడిపెట్టి ఇతర ఎరువులను రైతులకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు.

ఇసుక కొరత లేకుండా చర్యలు చేపడతాం

హౌసింగ్ ఈఈ వెంకట్‌దాస్

పెద్దతిప్పసముద్రం : ప్రభుత్వ గృహ నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను లబ్ధిదారులు అధికారికంగా రవాణా చేసుకునేలా చర్యలు చేపడతామని హౌసింగ్ ఈఈ వెంకట్‌దాస్ స్పష్టం చేశారు. బుధవారం ఆయనతో పాటు హౌసింగ్ డీఈ వెంకట్‌రెడ్డిలు ఎంపీడీఓ కేఎస్ బాలాజీ, ఏపీవో తిరుపాలప్పలతో సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలు నత్త నడకన సాగడానికి ఇసుక కొరత కూడా ఓ కారణమని చెప్పారు. స్పందించిన ఈఈ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని రెవెన్యూ, పోలీస్, ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో సమావేశమై ప్రణాళికబద్ధంగా లబ్ధిదారులకు ఇసుక అందేలా చూస్తామన్నారు. అనంతరం ఈఈ మాట్లాడుతూ మదనపల్లి డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో 31,886 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు కేవలం 15,700 నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఇందులో పునాది దశలో 7,100, గోడల దశలో 3,011, పైకప్పు దశలో 1700 గృహాలు ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు పునాదులు కూడా చేపట్టని లబ్ధిదారులు 3,659 మంది ఉన్నారన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారుల్లో చాలా మంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా నిర్మాణ వ్యయం రెట్టింపు అవుతుందనే ఉద్దేశంతో నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేసారని, అయితే సదరు లబ్ధిదారులకు గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిర్మాణ వ్యయం మాత్రమే వర్తిస్తుందని ఈఈ స్పష్టం చేశారు.

నైపుణ్య అభివృద్ధితోనే ఉద్యోగ అవకాశాలు

తంబళ్లపల్లె : నిరుద్యోగులు నైపుణ్యాభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని టీఎస్ వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం ఐటీఐలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాట్, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. సుమారు 46 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వారిలో 21 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి దోనప్ప, జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్, కోఆర్డినేటర్ చౌడయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలుద్దాం

మదనపల్లె నుంచి రూ.50లక్షల విలువచేసే నిత్యావసరాలు

మదనపల్లె : విజయవాడ వరద బాధితులకు అండగా నిలుద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు పంపిణీ చేసేందుకు రూ.50లక్షలు విలువచేసే నిత్యావసర వస్తువులను కిట్స్ రూపంలో బాధితులకు అందజేయనున్నారు. బుధవారం మదనపల్లె టౌన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో విజయవాడ వరదబాధితులకు పంపుతున్న నిత్యావసర సరుకుల కిట్స్‌ను సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ..విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆదుకునేందుకు ముందుకువచ్చిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఒకో కుటుంబానికి రూ.10 వేల విలువ చేసేలా.. గ్యాస్‌స్టవ్, వంటసామగ్రి, బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు, బెడ్‌షీట్స్ కిట్స్ రూపంలో విజయవాడకు పంపి 500 కుటుంబాలకు అందించనున్నట్లు తెలిపారు. విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరదతాకిడికి తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు కిట్స్‌ను నేరుగా అందిస్తామన్నారు.

రైతు బజార్ ఏర్పాటుకు సన్నాహాలు

మదనపల్లె : పట్టణంలోని రైతుబజార్‌ను తిరిగి ప్రారంభించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశాల మేరకు.. రైతుబజార్ ప్రారంభంపై వారం క్రితం మార్కెటింగ్, హార్టికల్చర్, ఫిషరీస్ అధికారులు...రైతులు, వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. అధికారులు వ్యాపారులతో చర్చించి, న్యాయం చేస్తామని మార్కెటింగ్ ఏడీ త్యాగరాజు హామీ ఇచ్చారు.

నేటి నుంచి అండర్-14, 17 క్రీడా పోటీలు

కేవీపల్లె : మండలంలోని గ్యారంపల్లె ఏపీ గురుకుల పాఠశాలలో ఎస్‌జీఎఫ్‌ఐ ఏపీ ఆధ్వర్యంలో గురువారం నుంచి రెండు రోజుల పాటు మండల స్థాయి అండర్–14, అండర్–17 బాలుర, బాలికల టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ జరుగుతాయని ఎంఈవోలు రెడ్డిబాషా, సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు.

అశేష ప్రజాదరణ.. ఓటమి ఎరుగని చరిత్ర



మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధనాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న నిసార్‌అహ్మద్



మున్సిపాలిటీలో పారిశుధ్యకార్మికులకు అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు



వృద్ధులు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రెడ్డెమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు

- మదనపల్లె అభివృద్ధిలో ఎంపీ మిథున్‌రెడ్డిది చెరగని ముద్ర
- ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు
- సేవాకార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకున్న నాయకులు, కార్యకర్తలు

మదనపల్లె : చిన్నవయస్సులోనే రాజకీయాల్లోకి అశేష ప్రజాదరణతో ఓటమి ఎరుగని నాయకుడిగా మిథున్‌రెడ్డి చరిత్ర సృష్టించారని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గవ్యాప్తంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. మదనపల్లె సర్వజన బోధనాసుపత్రిలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, ఆపిల్‌పండ్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు కేక్ కట్‌చేశారు. పారిశుధ్య కార్మికులకు అన్నదానం నిర్వహించారు. సీటీఎంలో ఎంపీపీ రెడ్డెమ్మ ఆధ్వర్యంలో కేక్ కటింగ్‌తో పాటు 100 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. 14వ వార్డు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. మేదర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తాలే సుజాత ఆధ్వర్యంలో మేదరవీధిలో కేక్ కటింగ్‌తో పాటుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ నిసార్‌అహ్మద్, చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మదనపల్లె నియోజకవర్గాన్ని ఎంపీ మిథున్‌రెడ్డి అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరురఫీ, బాలగంగాధరరెడ్డి, రహీం, వెలుగుచంద్ర, ఆనందపార్థసారధి, పోతబోలునాగరాజ, సుధాకర్, సలీం, జన్నే సుబ్బయ్యనాయుడు, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ మల్లికార్జుననాయుడు, మహేష్‌బాబు, హబీబ్, బస్రి, వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కలికిరి : ఎంపీ పీవీ మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని తిమ్మారెడ్డి మిషన్ కాంపౌండ్ ఆవరణలో కేక్ కట్ చేసి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, నాయకులు వెంకటరెడ్డి, రత్నశేఖర్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, ఎస్టీడి హరి, ప్రదీప్‌రెడ్డి, రియాజ్‌అహ్మద్, రిజ్వాన్, వెంకటపతి, రఘు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం : పెద్దమండ్యంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండు కూడలిలో మాజీ జెడ్పీటీసీ గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ పి. ప్రసాద్‌రెడ్డిల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మొఘల్ చాంద్‌బాషా, సర్పంచ్ కంటి విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ బోడెం రవితేజ తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట : జగనన్న హృదయ నేతగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారని వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ కోళ్ల వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం నార్లపల్లె క్రాస్ సర్కిల్‌లో ఆయన ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల ఉపాధ్యక్షురాలు పట్టెరిక శోభా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ శివన్న, స్థానిక సర్పంచ్ రహ్మతుల్లా, ఎంపీటీసీ కేశవ, పులికల్లు సర్పంచ్ పూల గిరీష్ పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టెరిక శంకర్, వెంకటసుబ్బారెడ్డి, గట్టు శ్రీనివాసులు, హిద్దీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరు : సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి కలుగుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. బుధవారం ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పీఎల్‌ఆర్ అపార్ట్‌మెంట్ ఆవరణలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్‌లు కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే తలపులలో కేక్ కట్ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు డాక్టర్ హబీబ్‌బాషా, చంద్రారెడ్డి, రాజేష్, వైస్ ఎంపీపీ ఎన్.వి. చలపతి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉదయ్, మహితా ఆనంద్, చక్రధర్, నాగరాజమ్మ, విక్టరీ వెంకటరమణారెడ్డి, షాకీర్, ఆబీద్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపల్లె : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని గర్నిమిట్టలో ఘనంగా నిర్వహించారు. బుధవారం గర్నిమిట్ట యల్లమ్మ ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు సి.కె. యర్రమరెడ్డి, రామకొండారెడ్డి, యర్రమరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యల్లయ్య, వేణుగోపాల్, శ్రీనివాసులు, సైపుల్లాఖాన్, అప్పిరెడ్డి, రమణ, గౌస్, జగదీష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లె : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిమ్మనపల్లెలో మండల పార్టీ అధ్యక్షులు కే.సదాశివరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మెపల్లె శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సామకోటవారిపల్లె సర్పంచ్ మహదేవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రాజగోపాల్, నవీన్, ముఖాసిద్దికీఖాన్, జనార్దనరెడ్డి, మహమ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె : రాజంపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందుకు అనుమతి లేదంటూ పోలీసులు అభ్యంతరం తెలిపారు. బుధవారం వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్ ఆధ్వర్యంలో మహానేత వై.ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.

బురకాయలకోటలో..

మొలకలచెరువు : మండలంలోని బురకాయలకోటలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయమ్మ, మాజీ ఎంపీటీసీ వై రవిశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా, ఫక్రుద్దీన్, మదన్‌మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం : ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను సర్పంచ్ గంగులమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నీలభాస్కర్, కేశవ రెడ్డి, అబ్దుల్ కలీం, శ్రీధర్‌రాయల్, మహబూబ్‌బాషా, మునిభాస్కర్, రవి, రఘు, మధనమోహన్ రెడ్డి, విశ్వనాథ్, ఇబ్రహీం, సురేష్ రెడ్డి, పులి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.